- అయోధ్యలో పారిశుద్ధ్య మహిళపై గ్యాంగ్‌రేప్
- దేశవ్యాప్తంగా వైద్యులకు ఇక ప్రత్యేక ఐడీలు
- ఇన్సులిన్ నిరోధకతకు హార్మోన్ చికిత్స
- ఐదేండ్లలో 5 వేల నకిలీ వీసాలు.. ముఠా అరెస్ట్
- రోజూ స్నానం చేయట్లేదని భర్తకు విడాకులు

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

www.ntnews.com
/ntdailyonline

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 16.9.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 102 ‖ వెల (Price) రూ.6.50


సోమవారం, సూర్యోదయం: 6-04, సూర్యాస్తమయం: 6-17. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి పగలు 3-10 వరకు. నక్షత్రం: ధనిష్ఠ సాయంత్రం 4-33 వరకు. వర్జ్యం: రాత్రి 10-57 నుంచి రాత్రి 12-23 వరకు. రాహు కాలం: ఉదయం 7-36 నుంచి ఉదయం 9-07 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-35 నుంచి పగలు 1-23 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-01 నుంచి పగలు 3-49 వరకు. అమృతకాలం: ఉదయం 7-07 నుంచి ఉదయం 8-34 వరకు. కన్యా సంక్రమణం రాత్రి 7-42 గంటలకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD




పక్షం రోజుల క్రితం మున్నేరు వరదల్లో నిండా మునిగిన ఖమ్మం పట్టణంలోని గణేశ్‌నగర్‌లో కోటయ్య రేకుల ఇల్లు; ఇన్‌సెట్‌లో దోరేపల్లి కోటయ్య(70)

## గూడు చెదిరింది.. గుండె ఆగింది

**వరద సాయం కోసం ఎదురుచూపులో అలసిన పేద ప్రాణం**

**మున్నేరు ముంచేస్తే సర్కారు చేతులెత్తేసింది.. గుండెపోటుతో కోటయ్య మృతి**

**ఖమ్మం గణేశ్ నగర్‌లో విషాదం.. దహన సంస్కారాలకు బీఆర్‌ఎస్ నేతల సాయం**

ఏడుపదుల వయస్సు.. ఓ రేకుల ఇల్లు.. ఆ వృద్ధ దంపతుల ఆ చిన్న ప్రపంచాన్ని ఓ అర్ధరాత్రి మున్నేరు ముంచెత్తింది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కట్టుబట్టలతో బయటపడ్డారు. బంధువుల ఇంట్లో తలదాచుకున్నారు. వరద శాంతించాక వచ్చిచూస్తే.. ఇల్లంతా బురద! కూలిన గోడలు వెక్కిరించాయి. వస్తువులన్నీ కొట్టుకుపోయాయి. సాయంకోసం ఎదురుచూస్తుంటే సర్కారు చేతులెత్తేసింది. ఆదుకోవాల్సిన మంత్రులు కాలయాపన చేశారు. వారికి బతుకే భారంగా మారింది. కంటికి రెప్పలా కాపాడుకున్న గూడు కండ్లముందే చెదరడంతో.. ఇంటిపెద్ద గుండె తట్టుకోలేకపోయింది. మనోవేదనతో ఆదివారం ప్రాణం వదిలాడు. ఇదీ దోరేపల్లి కోటయ్య కథ. ఖమ్మం మున్నేరువాగు వరద బాధితుడి కన్నీటి వ్యథ. › 10



## తెలంగాణ తల్లికి అపచారం

**తెలంగాణ ఆత్మతో సర్కార్ ఆటలు**

**సచివాలయం వద్ద రాజీవ్ విగ్రహం**

**నేడు ఆవిష్కరణ.. హడావుడిగా ఏర్పాట్లు**

**పొన్నం ప్రభాకర్ పేరుతో ఆహ్వానాలు**

**తెలంగాణ ప్రజలు వద్దన్నా బేఖాతరు**

**సమయం, సందర్భం లేకుండా ఆవిష్కరణ**

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ఆత్మగౌరవంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతున్నది. కవులు, కళాకారులు, మేధావులు, బుద్ధిజీవులు సహా తెలంగాణ సమాజమే వద్దని మొత్తుకున్నా రేవంత్ సర్కారుకు చీమకుట్టినట్టు అయినా లేదు. ఎటూకాని › 2వ పేజీలో

# మంత్రులదో మాట.. సీఎందో మరో మాట

## రుణమాఫీ, గాంధీ ఘటనలపై విరుద్ధ ప్రకటనలు

## పొంతన లేని వ్యాఖ్యలతో కాంగ్రెస్‌లో గందరగోళం

- **మాఫీ పూర్తి కాలేదన్న భట్టి, తుమ్మల, ఉత్తమ్, పొంగులేటి**
- **రుణమాఫీ ఆగస్టులోనే పూర్తి చేసినట్టు చెప్పిన రేవంత్**
- **గాంధీ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేనే అంటున్న శ్రీధర్‌బాబు, భట్టి**
- **ఆయన తమ వాడేనంటూ ప్రకటించిన ముఖ్యమంత్రి**
- **కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసింది కాంగ్రెస్‌వాళ్లేనని వెల్లడి**

*కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రులకు మధ్య గ్యాప్ ఉన్నట్టు కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతున్నది. అందుకు తగ్గట్టుగానే చాలా సందర్భాల్లో ఒకే అంశంపై రేవంత్, మంత్రులు పరస్పర విరుద్ధంగా మాట్లాడుతున్నారు. రుణమాఫీ చేశామని సీఎం అంటుంటే, త్వరలోనే పూర్తిచేస్తామని మంత్రులు చెప్తున్నారు. గాంధీ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేనే అని మంత్రులు అంటుంటే.. తమవాడేనంటూ ముఖ్యమంత్రి ప్రకటిస్తున్నారు.*



**అరికెపూడి గాంధీ** తమ వాడేనని, తమ వాళ్లే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రకటించారు. అయితే, గాంధీ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేనే అంటూ మంత్రులు శ్రీధర్‌బాబు, మల్లు భట్టి విక్రమార్క ఇప్పటికే వ్యాఖ్యలు చేశారు. రుణమాఫీ విషయంలోనూ మంత్రులు గత నెలరోజులుగా చెప్తున్న మాటలకు, సీఎం చేస్తున్న ప్రకటనలకు ఎక్కడా పొంతన ఉండటం లేదు. ఒకే అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు విరుద్ధ ప్రకటనలు చేయడం కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశమైంది. రేవంత్‌రెడ్డి ఇటు ప్రభుత్వ పరంగా, అటు పార్టీ పరంగా తీసుకుంటున్న నిర్ణయాలపై ఇతర మంత్రులు, నేతలతో చర్చిస్తున్నారా? లేదా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



## మాఫీ పూర్తి చేసినం

- 2 లక్షల వరకు రుణాలమాఫీ పూర్తి
- మాట నిలబెట్టుకున్నం: సీఎం రేవంత్
- మాఫీపై సీఎం రెండు నాల్కల ధోరణి
- చేశామని, చేస్తామని విరుద్ధ ప్రకటనలు
- మాఫీ పూర్తయితే ఇంకా చేయాల్సిన 19 లక్షల మంది రైతుల సంగతేంది?

› 5

## కౌశిక్ ఇంటిపై దాడి చేసింది మనోళ్లే!

**గాంధీభవన్ సాక్షిగా రేవంత్ ఒప్పుకోలు**

**ఎట్టకేలకు కాంగ్రెస్ కుట్ర బట్టబయలు** › 5




## రేవంత్.. మాఫీ చేసేదాకా నీ గుండెల్లో నిద్రపోతా

- వందశాతం రుణమాఫీ అయ్యేదాకా నిన్ను వదిలిపెట్ట
- నీ ఊరు కొండారెడ్డిపల్లికే వెళ్దాం.. డేట్, టైం నువ్వే చెప్పు
- ఎంతమందికి రుణమాఫీ అయ్యిందో అక్కడే తేల్చుదాం
- నా ఎత్తు గురించి మానేసి రైతుల గురించి ఆలోచించు
- ముఖ్యమంత్రీ.. నీ బుద్ధి, నీ చరిత్ర, నీ భాష అన్నీ కురచే
- 100 రోజుల్లో చేస్తామన్న ఆరు గ్యారెంటీలు ఏమైనయ్?
- ఫోర్త్ సిటీ ఎక్కడిది? దానికి భూమి ఎక్కడున్నది?
- అరికెపూడి గాంధీ ఇప్పుడు ఏ పార్టీకీ కాకుండా పోయాడు
- నువ్వే చితక్కొట్టండి అంటే శాంతిభద్రతలు దెబ్బతినవా?
- నీ మాటలు వింటే అబద్ధమే ఆత్మహత్య చేసుకుంటది
- సీఎం రేవంత్‌పై మాజీ మంత్రి హరీశ్ ఆగ్రహం › 2



భువనగిరిలో ఆదివారం జిట్టా బాలకృష్ణారెడ్డి సంతాప కార్యక్రమంలో నివాళులర్పిస్తున్న మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, మహమూద్‌అలీ, శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ నేతలు

## 'చిట్టినాయుడు' టీడీపీలోనే ఉన్నారా?

- గాంధీపై చెప్తున్న లాజిక్ ఆయనకూ వర్తిస్తదా?
- అతి తెలివితో కోర్టును మోసం చేయలేరు
- ఓటుకు నోటు దొంగను రక్షిస్తున్నదెవరు?
- కాంగ్రెస్ పాలనలో ఎవుసానికి కౌంట్‌డౌన్
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (నమస్తే తెలంగాణ): మంత్రి శ్రీధర్‌బాబు చెప్తున్న లాజిక్ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంకా టీడీపీలోనే ఉన్నట్టేనా? అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. 'అతి తెలివి మంత్రీ.. మీ 'చిట్టినాయుడు' ఇంకా టీడీపీలోనే ఉన్నారా?' అని ఎక్స్ ద్వారా నిలదీశారు. మంత్రి దుద్దిళ్ల చెప్తున్నది నిజమే అయితే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఇండ్ల చుట్టూ తిరిగి కాంగ్రెస్ కండువాలు › 3వ పేజీలో

### ఫార్మాసిటీ ఉన్నట్టా? లేనట్టా?

**కొనసాగించకపోతే భూములు రైతులకిచ్చేయాలి**

**లేకపోతే పోరాటమే.. సీఎంకు లేఖలో కేటీఆర్**



## జూరాలపై పెనుభారం

- భీమా ఆయకట్టు ప్రశ్నార్థకం
- నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్‌తో తీవ్ర ప్రభావం
- సర్కారు అనాలోచిత నిర్ణయం
- ఉన్నవే 17 టీఎంసీలు.. అయినా కొడంగల్ లిఫ్టుకు రెడీ
- నికర జలాలను అడగకుండా భీమా జలాల్లోనే కోత › 6

## కేరళలో నిఫా కలకలం

మలప్పురంలో ఒకరి మృతి › 7


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Vencobb CHICKEN
Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹ 70 | Ex Farm Live Bird kg 106 | Dressed with Skin kg 186 |
| | Retail Live Bird kg 128 | Skin Less kg 211 |

Conditions Apply.
Issued in the interest of consumers


## 16 రోజులుగా పవర్ కట్

**సూర్యాపేట జిల్లా మామిళ్లగూడెంలో సాగుకు నిలిచిన కరెంటు సరఫరా**

**నీళ్లు లేక ఎండిపోతున్న పొలాలు**

**విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద రైతుల ధర్నా**

మోతె, సెప్టెంబర్ 15: 16 రోజులుగా వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో సూర్యాపేట జిల్లా మోతె మండలంలోని మామిళ్లగూడెం సబ్‌స్టేషన్ వద్ద ఆదివారం రైతులు ధర్నా చేశారు. మామిళ్లగూడెం, కొత్తగూడెం గ్రామాల రైతులు అక్కడికి చేరుకొని ఆందోళన చేశారు. పొలాలకు విద్యుత్తు రావడం లేదని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు › 5వ పేజీలో



కరెంటు సరఫరా లేక పంటలు ఎండిపోతుండటంతో సూర్యాపేట జిల్లా మోతె మండలం మామిళ్లగూడెం సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు

## నేల విడిచిన హైడ్రా!

ఇటీవల రాంనగర్ మణెమ్మగల్లీలో ఆక్రమణల కూల్చివేత తరువాత వ్యర్థాలను అక్కడే పడేసి వెళ్లిన హైడ్రా అధికారులు



**చెరువుల రక్షణ లక్ష్యం మరచి.. కూల్చివేతలపై దృష్టి**

- భయోత్పాతమే తప్ప.. జలవనరుల సంరక్షణ చర్యలేవి?
- ఎఫ్‌టీఎల్ నిర్మాణాలను కూల్చేస్తే వరదలు తగ్గుతయా?
- పూడిక తీసి, ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో ఆధునికీకరిస్తేనే ఫలితాలు

**హైడ్రా తీరుపై సోషల్ మీడియాలో విస్తృత చర్చ**

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 15 (నమస్తే తెలంగాణ): లేక్ సిటీగా పేరుగాంచిన హైదరాబాద్‌లో చెరువుల ఆక్రమణ ఈ పదేండ్లలోనే జరిగిందా? గొలుసుకట్టు చెరువులతో నిండిన ఈ నగరంలో జలవనరుల విధ్వంసం ఇటీవలే మొదలైందా? వేల సంఖ్యలో చెరువులు, కుంటలు, నాలాలు ఉన్నా హైదరాబాద్‌లో వరదలు ఎందుకు వస్తున్నాయి. జల వనరుల పరివాహక ప్రాంతాల్లో జరిగిన పట్టణీకరణే అర్బన్ ఫ్లడ్స్‌కు కారణమా? హైడ్రా పేరిట చెరువులు, కుంటల వెంబడి ఉన్న నిర్మాణాలను కూల్చివేస్తే వరదలు తగ్గుతాయా? చెరువులకు పూర్వవైభవం వస్తుందా? కూల్చివేతలతోనే చెరువులకు పూర్వ › 6వ పేజీలో

## కేజ్రీవాల్ 'ముందస్తు' వ్యూహం రెండ్రోజుల్లో రాజీనామా!



- **ఢిల్లీ ముఖ్యమంత్రి సంచలన ప్రకటన**
- **మహారాష్ట్రతో పాటే ఢిల్లీ అసెంబ్లీకీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్**
- **2, 3 రోజుల్లో పార్టీ సమావేశం**
- **కొత్త సీఎం ఎంపికపై నిర్ణయం**
- **తెరపైకి ఆతిశీ, సునీత, సౌరభ్ పేర్లు**

› 7

## ప్రధాని పదవికి విపక్షం ఆఫర్! నేనే తిరస్కరించా



- **ప్రధాని కావడం నా జీవితాశయం కాదు**
- **కేంద్రమంత్రి గడ్కరీ సంచలన వ్యాఖ్యలు**
- **మోదీకి సందేశం పంపేందుకే వ్యాఖ్యలు**
- **విపక్షాన్ని అడ్డుపెట్టుకొని గడ్కరీ నాటకం**
- **శివసేన నేత ప్రియాంక చతుర్వేది** › 7

## మోదీ 3.0లోనే జమిలి!

ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే అమలు › 7

ఆ దిశగా ఆలోచిస్తున్నామన్న కేంద్ర ప్రభుత్వవర్గాలు

## త్వరలోనే జనగణన

- దేశవ్యాప్త జనాభా లెక్కల ప్రక్రియపై కసరత్తు
- కులగణనపై తేల్చుకోలేకపోతున్న సర్కారు › 7
- ఇంకా నిర్ణయం తీసుకోలేదు: కేంద్ర వర్గాలు